దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 3 06 2025

సంపుటి 1 సంచిక 35

UDYAM / TS-09-0148996

సకలజనుల ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు

తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రి అమిత్ షా తదితరులు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు నేతలు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత

ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

దశ , హైదరాబాద్: విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమానికి జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC)ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, HRC సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం' అన్నారు. 'కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పం తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు,

..మిగతా 2వ పేజీలో →

ఐఐటీలో హైదరాబాద్ జోన్ టాప్

- ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా.. 332 మార్కులతో ఆలిండియా టాప్ ర్యాంకు
- ఈడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి
- ఓబీసీ ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా డీ జ్ఞాన రుత్విక్ సాయి

దశ , హైదరాబాద్: దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం (జూన్ 2) విడుదలైన సంగతి తెలిసిందే. మే 18న ఈ పరీక్ష నిర్వహించగా.. ఈ రోజు ఉదయం ఫలితాలను ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 1.80 లక్షల మంది పరీక్ష జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసినట్లు సమాచారం. మొత్తం 360 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించారు. తాజా ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా.. 332 మార్కులతో ఆలిండియా టాప్ ర్యాంకు సాధించాడు. ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాజీ..ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచారు. ఇద్దరు ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు కూడా టాపర్లుగా నిలిచారు. ఈడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా డీ జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ ఆలిండియా 9వ ర్యాంకు, వడ్లమూడి లోకేష్ ఆలిండియా 10వ ర్యాంకు, అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంకు, కే రసజ్ఞ హైదరాబాద్ ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకున్నారు.జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు దేశ వ్యాప్తంగా 1.87లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1. 80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 54,378 మంది క్వాలిఫై అయ్యారు. అర్హత సాధించిన వారిలో అబ్బాయిలు అధికంగా ఉన్నారు. 44వేల మంది అబ్బాయిలు క్వాలిఫై అయితే, అమ్మాయిలు కేవలం 9,404 మంది మాత్రమే అర్హత సాధించారు. తాజా ఫలితాల్లో హైదరాబాద్ జోన్ నుంచి అధికంగా 12,946 మంది విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. మొత్తం 7 జోన్లు ఉండగా.. ఇందులో కేవలం హైదరాబాద్ జోన్ నుంచే టాప్ 500లో అత్యధికులు టాపర్లుగా నిలిచారు. టాప్ 10లో ఇద్దరు, టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది, టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులే ఉండటం విశేషం. కాగా ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీల్లో దాదాపు 17వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి.

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు -(దశ, రంగారెడ్డి)

ఉన్నత ప్రమాణాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ: రాచకొండ సిపి సుధీర్ బాబు

దశ , రంగారెడ్డి : దేశంలో ఉన్నత ప్రమాణాలు కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు ఈరోజని అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు అంబర్పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ అడ్మిన్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తెలంగాణ నిర్మాణమే మా లక్ష్యం:మంత్రి ఉత్తమ్

దశ , సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు అయ్యారు. కలెక్టరేట్ వేదికగా ఆవిర్భావ సంబురాలు: ప్రజా తెలంగాణ నిర్మాణమే మా లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11: సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యంగా నీటిపారుదల రంగంలో సాధించిన విజయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాముఖ్యం గా ప్రస్తావించారు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల తెలంగాణ నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహానుభావులు,విద్యార్థులు, యువకులు,తమ జీవితాలను త్యాగం చేశారు వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా తెలంగాణను నిర్మించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు

దశ , న్యూ ఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని RBI స్పష్టం చేసింది. పోస్టాఫీస్ ద్వారా మిగిలిన రూ.2 వేల నోట్లను ఆర్బీఐ 19 కేంద్రాల ద్వారా ఇప్పటికీ స్వీకరిస్తోంది. ఈ ఆఫీసులు దేశవ్యాప్తంగా ఉన్నాయి. కాబట్టి ప్రజలు తమ వద్ద ఉన్న ఈ నోట్లను అక్కడ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది.

తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో కేంద్ర మంత్రి ,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరన చేశారు . ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ,తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ అభయ్ పాటిల్ , సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ , రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , బంగారు శృతి , సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య , రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

ఓడినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం: కేటీఆర్

డాలస్‌లో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలలో కేటిఆర్

డాల్లాస్ : నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పని చేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. ' మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది. పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు. బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు. దశాబ్ద కాలంగా ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇప్పుడూ అలాగే కనబడుతున్నది అని అన్నారు. మళ్లీ మూడేండ్లలో తిరిగి బిడ్డ తెలంగాణ తల్లి వద్దకు చేరుతుంది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని అన్నారు.

11న విచారణకు వస్తా:కెసిఆర్

దశ, హైదరాబాద్: కాళేశ్వరం బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది. అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది.